కొట్ర ప్రభుత్వపాఠశాలలో నోట్‌పుస్తకాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కశిరెడ్డి

విద్యాభివృద్ధికి తోడ్పాటునందించాలి

- కల్వకుర్తి ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి

వెల్దండ, జూలై 1 : విద్యాభివృద్ధికి ప్రతిఒక్కరూ తోడ్పాటు నందించాల్సిన అవసరం ఎంతైన ఉందని ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి, జెడ్పీ వైస్‌చైర్మన్ బాలాజీ సింగ్ అన్నారు. సోమవారం మండలంలోని కొట్రలో గ్రామ సేవాసమితి అధ్యక్షుడు రవీందర్‌రావు జన్మదినం సందర్భంగా స్థానిక ప్రభుత్వ పాఠశాలల్లో 100 మంది విద్యార్థులకు రవీందర్‌రావు సమకూర్చిన 600నోట్ పుస్తకాలను, అంగన్‌వాడీ చిన్నారులకు సమకూర్చిన 50 పలకలను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామీణ విద్యార్థులను ప్రోత్సహించాల్సిన అవసరం ప్రతిఒక్కరిపైన ఉందన్నారు. అనంతరం బొల్లంపల్లిలో ఇటీవల ప్రమాదానికి గురైన జంగయ్యను పరామర్శించి రూ.5 వేలు ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు భూపతిరెడ్డి, సంజీవ్‌కుమార్, చిన్నజంగయ్య, శ్రీనూయాదవ్, శంకర్‌నాయక్, రాజు, రామస్వామి సేవా సమితిసభ్యులు నాగరాజుగౌడ్, రవీందర్, అర్జున్, నర్సింహ, పురుశోత్తం యాదవ్, సహదేవ్, అల్లాజీ, బాల్‌చంద్రి, వెంకటయ్య, వీరేందర్, ఆంజనేయులు, శివరాణి, లక్ష్మమ్మ ఉన్నారు.

ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలి

- నాగర్‌కర్నూల్ కలెక్టర్ సంతోష్

నాగర్‌కర్నూల్, జూలై 1 : నాగర్‌కర్నూల్ కలెక్టరేట్‌కు ప్రజావాణి ద్వారా అందుతున్న ఫిర్యాదులకు సత్వరమే పరిష్కారం చూపాలని కలెక్టర్ బడావత్ సంతోష్ అధికారులకు సూచించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు 78 ఫిర్యాదులు సమర్పించారని, వాటిలో ధరణికి సంబంధించిన భూ సమస్యలపై ఇతర సమస్యలకు దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. వివిధ మండలాలకు సంబంధించిన పలు గ్రామాల ప్రజలు ఇచ్చిన భూ సమస్యలపై ఫిర్యాదులను పరిశీలించారు. ప్రజావాణి ద్వారా వచ్చిన దరఖాస్తులు పెండింగ్‌లో ఉంచకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఆయన ఆదేశించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ సీతారామారావు, జిల్లాకు చెందిన అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

జిల్లా దవాఖానను తనిఖీ చేస్తున్న కలెక్టర్ సంతోష్

జిల్లా దవాఖానను పరిశీలించిన కలెక్టర్

నాగర్‌కర్నూల్ జిల్లా జనరల్ దవాఖానను సోమవారం కలెక్టర్ బడావత్ సంతోష్ పరిశీలించారు. ఆసుపత్రిలోని అన్ని వార్డుల్లో పర్యటించి సౌకర్యాలు, సమస్యలను సూపరింటెండెంట్ రఘును అడిగి తెలుసుకున్నారు. మెరుగైన సౌకర్యాల కోసం నివేదికలు తయారు చేయాలని ఆదేశించారు. ఆయన వెంట సూపరింటెండెంట్ రఘుతోపాటు, వైద్యసిబ్బంది తదితరులు ఉన్నారు.

చిన్నారులకు పౌష్టికాహారాన్ని అందించాలి

బాలామృతాన్ని అందిస్తున్న వైస్‌చైర్మన్

కల్వకుర్తి రూరల్, జూలై 1 : ఐదేండ్లలోపు చిన్నారులకు నాణ్యమైన పౌష్టికాహారాన్ని అందించడం ద్వారా వారు ఆరోగ్యంగా ఉండడంతో పాటు వారి ఎదుగుదల సక్రమంగా ఉంటుందని కల్వకుర్తి మున్సిపల్ వైస్‌చైర్మన్ షాహేద్, ఐ సీ డీఎస్ కల్వకుర్తి సూపర్‌వైజర్ పద్మావతిలు అన్నారు. సోమవారం కల్వకుర్తి పట్టణంలోని సుభాష్‌నగర్ అంగన్‌వాడీ కేంద్రంలో ఎన్‌హెచ్‌డీ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు, కాలనీవాసులు ఉన్నారు.

మాస్టర్‌మైండ్ పాఠశాలపై చర్యలేవీ..?

వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

బిజినేపల్లి, జూలై 1 : బిజినేపల్లిలోని మాస్టర్ మైండ్ పాఠశాల నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్నారని, పాఠశాలపై చర్యలు తీసుకోవాలని బీఎస్‌పీ, బీఎస్‌ఎఫ్ నాయకులు రామకృష్ణ కోరారు. సోమవారం మండలకేంద్రంలోని ఎంఈవో కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలో సరైన ఆటస్థలం లేదని, నిబంధనలకు విరుద్ధంగా బయటి పుస్తకాలను విద్యార్థులకు అమ్ముతున్నారన్నారు. స్కూల్ బస్సులకు కూడా పర్మిట్లు లేవని, ఆటోలలో విద్యార్థులను తరలిస్తూ పిల్లల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారన్నారని, స్కూల్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రాంచందర్, పృథ్వీరాజ్, కల్యాణ్, పరశురాం, శివ కృష్ణ, శేఖర్, మల్లేశ్ తదితరులు ఉన్నారు.

బోనస్ వద్దు.. మద్దతుధర కావాలి

- రైతుబంధు ఎప్పుడిస్తారో చెప్పండి
- రైతుభరోసా సమావేశంలో నిలదీత

సమావేశంలో మాట్లాడుతున్న జటప్రోలుకు చెందిన గోవిందర్‌రెడ్డి

పెంట్లవెల్లి, జూలై 1 : రైతులు పండించిన ధాన్యానికి అదనంగా రూ.500 బోనస్ ఏమీ వద్దు.. మేము పండించుకున్న ధాన్యానికి మద్దతుధర ఇచ్చి కొనుగోలు చేస్తేచాలు అంటూ.. వ్యవసాయ అధికారులపై రైతులు మండి పడ్డారు. రైతుభరోసా పథకం అభిప్రాయ సేకరణ కార్యక్రమంలో భాగంగా సోమవారం మండల కేంద్రం సమీపంలోని రైతువేదిక భవనంలో పెంట్లవెల్లి సోసైటీ పరిధిలోని రైతులతో కలసి సింగిల్‌విండో, వ్యవసాయాధికారులు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రామాపురం గ్రామానికి చెందిన రైతులు నాగన్నగౌడ్, నిరంజన్‌యాదవ్, వడ్లభాస్కర్‌లు. రైతుభరోసా పథకంపై అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జటప్రోల్ గ్రామ రైతు గోవిందర్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డిలు మాట్లాడుతూ రైతులకు సకాలంలో సాగునీరు, విద్యుత్, పంటపెట్టుబడి కింద రైతుబంధు ఇచ్చి, పండించిన పంటకు మద్దతుధర ఇస్తే చాలు, మాకు ఈ బోనస్ ఇవ్వమని ఎవ్వరు అడిగారని రైతులు వ్యవసాయాధికారులపై మండిపడ్డారు. సింగల్ విండో చైర్మన్ విజయరామారావు మాట్లాడుతూ ఈ వానకాలంలో రైతులు వ్యవసాయ పంట పొలాలు చదును చేసుకొని విత్తనాలు వేసేందుకు సిద్ధంగా ఉన్నారు. పంటపెట్టుబడి సాయం కోసం ఎదురు చూస్తున్నారు. రైతుబంధు ఎప్పుడు ఇస్తారో ప్రభుత్వం రైతులకు చెప్పాలన్నారు. అదేవిధంగా పంట రుణమాఫీ విడతల వారీగా కాకుండా ఏక కాలంలో చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయాధికారి చంద్రశేఖర్, కొల్లాపూర్ ఏడీఏ రవి, సొసైటీ ఆడిట్ జిల్లా అధికారి గోవర్ధన్‌గౌడ్, పెంట్లవెల్లి ఏవో రమేశ్, ఏఈవోలు, గోవింద్, సలేశ్వరం, విండో డైరెక్టర్లు బాలరాజు, గడ్డంశేఖర్ ఉన్నారు.

పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలి

మాట్లాడుతున్న మున్సిపల్ కమిషనర్

నాగర్‌కర్నూల్‌టౌన్, జూలై 1 : ఇంటి పరిసరాలల్లో నీరు నిల్వ ఉండకుండా శుభ్రంగా ఉంచుకొనేలా వార్డు ఆఫీసర్లు ప్రజలకు అవగాహన కల్పించాలని మున్సిపల్ కమిషనర్ నరేశ్‌బాబు సూచించారు. సోమవారం జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో వార్డు ఆఫీసర్లతో కమిషనర్ సమావేశం నిర్వహించారు. సమావేశంలో శానిటరి ఇన్‌స్పెక్టర్ మురళి, జూనియర్ అసిస్టెంట్ శివశంకర్, వార్డు ఆఫీసర్లు ఉన్నారు.

కొల్లాపూర్‌లో 75మి.మీ. వర్షం

కొల్లాపూర్, జూలై 1 : కొల్లాపూర్ డివిజన్ పరిధిలో ఆదివారం రాత్రినుంచి సోమవారం ఉదయంవరకు 75 మి.మీ. వర్షపాతం నమోదైనట్లు తాసీల్దార్ శ్రీకాంత్ తెలిపారు. పెద్దకొత్తపల్లి మండలపరిధిలో 2.2, కోడేరులో 17.6, పెంట్లవెల్లిలో 26.8, కొల్లాపూర్ మండలపరిధిలో 28.4 మీమీ వర్షపాతం నమోదైంది. వరుసగా కురుస్తున్న వర్షాలకు మట్టిమిద్దెలకు ప్రమాదం పొంచి ఉండే అవకాశం ఉందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తాసీల్దార్ శ్రీకాంత్ సూచించారు.

చెంచుమహిళ దాడిపై విచారణ చేపట్టాలి

కొల్లాపూర్, జూలై 1 : మండలంలోని మొలచింతలపల్లిలో చెంచుమహిళ దాడిపై సమగ్ర విచారణ చేపట్టాలని సీపీఎం మండల కార్యదర్శి శివవర్మ డిమాండ్ చేశారు. సోమవారం ఆయన మొలచింతలపల్లిలో బాధిత కుటుంబాలను ఆయన పరామర్శించారు. దాడి జరిగి నెలరోజులు గడుస్తున్నా ఇంతవరకు పూర్తిస్థాయిలో సమగ్రవిచారణ చేయలేదని ఆయన ఆరోపించారు. చెంచులపై దాష్టీకాలు పెరిగాయన్నారు. చెంచులరక్షణ కోసం ప్రత్యేకచర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

హాస్టళ్లలో సదుపాయాలు కల్పించాలి

నాగర్‌కర్నూల్‌టౌన్, జూలై 1 : హాస్టల్స్‌లో మౌలిక సదుపాయాలు కల్పించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి తారాసింగ్ డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సోమవారం పట్టణంలోని హస్టల్స్‌లో సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యా సంవత్సరం ప్రారంభమై 20రోజులు గడిచినా హస్టల్‌లో నోట్‌బుక్స్ లేక విద్యార్థులు డబ్బులు పెట్టి కొనుక్కుంటున్నారన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్, కాస్మోటిక్ చార్జీలు పెంచాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో నాయకులు వంశీ, అభినయ్, కల్యాణ్ తదితరులు ఉన్నారు.

స్కిల్ డెవలప్‌మెంట్ యూనివర్సిటీని ఏర్పాటు చేయాలి

వెల్దండ జూలై 1 : ప్రభుత్వం స్కిల్ డవలప్‌మెంట్ యూనివర్సిటీని వెల్దండ మండలంలో ఏర్పాటు చేయాలని బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జి శేఖర్‌రెడ్డి కోరారు. ఈ మేరకు సోమవారం తాసీల్దార్ రవికుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ఇక్కడ ఏర్పాటు చేస్తే గ్రామీణ విద్యార్థులకు అనుకులంగా ఉంటుంద ని, అందుకణువైన స్థలం కుడా ఉందని పేర్కొన్నారు. కార్యక్రమంలో విండో వైస్‌చైర్మన్ రాజేందర్‌రెడ్డి, మాజీఎంపీటీసీ జంగయ్య, బాలస్వామి, అంతిరెడ్డి, శ్రీశైలం, జంగయ్య ఉన్నారు.

అభిప్రాయ సేకరణ తర్వాతే రైతుభరోసా

లింగాల, జూలై 1 : రైతు అభిప్రాయ సేకరణ తర్వాతనే రైతుభరోసా పథకం అమలవుతుందని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి చంద్రశేఖర్ అన్నారు. సోమవారం పీఏసీసీఎస్ ఆవరణలో సింగిల్‌విండో చైర్మన్ హన్మంత్‌రెడ్డి అధ్యక్షతన రైతుభరోసా అభిప్రాయ సేకరణ కార్యక్రమం నిర్వహించిన అనంతరం ప్రత్యేక మహాజన సభలో రైతుల అభిప్రాయాలను సేకరించారు. కొందరు ఐదెకరాలున్న వారికి మాత్రమే రైతుభరోసా ఇవ్వాలని.. మరి కొందరు పదెకరాలున్న రైతులకు ఇవ్వాలని అభిప్రాయాలను వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ లింగమ్మ, వైస్‌ఎంపీపీ నారాయణగౌడ్, వైస్‌చైర్మన్ వెంకటగిరి, ఏవో నాగార్జున రెడ్డి, విండో డైరెక్టర్లు శంకర్‌నాయక్, బాలరాజుగౌడ్, మల్లేశ్, ఎంపీటీసీ కాశీనాథం, రైతులు పాల్గొన్నారు.

ఆర్డీటీ సేవలను వినియోగించుకోవాలి

లింగాల, జూలై 1 : చెంచు, గిరిజనులకు ఆర్డీటీ సంస్థ అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఎస్సై జగన్‌మోహన్ అన్నారు. సోమవారం స్థానిక ఆర్డీటీ కార్యాలయ ఆవరణలో లింగాల, పెద్దకొత్తపల్లి, బల్మూర్, కొల్లాపూర్ మండలాలకు చెందిన చెంచు కుటుంబాలకు నెల రోజులకు సరిపడా నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆర్డీటీ సంస్థ మండల కోఆర్డినేటర్ రాధ, వార్డన్ బాలస్వామి, సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

4న రైతుభరోసాపై సమావేశం

కోడేరు, జూలై 1 : మండల కేంద్రంలో సింగిల్‌విండో కార్యాలయంలో ఈనెల 4న ఉదయం 10 గంటలకు రైతుభరోసా పథకంపై ప్రత్యేక సమావేశం నిర్వహించనున్నట్లు విండో చైర్మన్ చిన్నారెడ్డి సోమవారం తెలిపారు. రైతుభరోసా పథకంపై రైతుల అభిప్రాయాలు సేకరించటానికి సమావేశం ఏర్పాటు చేసినట్లు ఆయన వివరించారు. కావున సమావేశానికి రైతులు హాజరుకావాలని ఆయన కోరారు.

సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం

- నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే రాజేశ్‌రెడ్డి

పాఠశాల భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రాజేశ్‌రెడ్డి

తాడూరు, జూలై 1 : విద్యారంగ సమస్యల పరిష్కారానికి మొదటి ప్రాధాన్యం ఇస్తామని నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే రాజేశ్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన పాఠశాల భవనాన్ని సోమవారం ఎమ్మెల్యే ప్రారంభించి విద్యార్థులకు పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంగా నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం విద్యా, వైద్యానికి అధిక ప్రాధాన్యం ఇవ్వడం జరుగుతుందన్నారు. అందులో భాగంగానే నియజకవర్గంలోని విద్యార్థుల సమస్యలను పరిష్కరించేందుకు 24 గంటలపాటు అందుబాటులో ఉంటానన్నారు. కార్యక్రమంలో డీఈవో గోవిందరాజులు, జెడ్పీటీసీ రోహిణి గోవర్ధన్‌రెడ్డి, ఎంపీపీ శ్రీదేవి, ఎంపీటీసీ రేణుక, నాయకులు మల్లయ్య, పర్వత్‌రెడ్డి, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు తదితరులు ఉన్నారు.

బాలాజీసింగ్‌కు సన్మానం

బాలాజీసింగ్‌ను సన్మానిస్తున్న నాయకులు

చారకొండ, జూలై 1 : ఈనెల 3తో ఎంపీటీసీ, జెడ్పీటీసీల పదవీకాలం ముగియనున్న సందర్భంగా జెడ్పీ వైస్ చైర్మన్ బాలాజీసింగ్‌కు సోమవారం జిల్లా కేంద్రంలో సింగిల్ విండో చైర్మన్ గురువయ్యగౌడ్, డీసీసీ జిల్లా ఉపాధ్యక్షుడు వెంకటయ్యాదవ్, మాజీ ఎంపీటీసీ లలితాబాల్‌సింగ్, మాజీ సర్పంచులు యాతం శ్రీను, ప్రశాంత్‌నాయక్‌లు కలిసి శాలువ, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో నాయకులు సవారిశ్రీనూగౌడ్, కొండల్‌గౌడ్, రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

రేపు మండల సర్వసభ్య సమావేశం

కల్వకుర్తి రూరల్, జూలై 1 : కల్వకుర్తి పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణలోని ధ్యాప గోపాల్‌రెడ్డి సమావేశ మందిరంలో ఎంపీపీ సామ మనోహర అధ్యక్షతన బుధవారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తునట్లు ఎంపీడీవో వెంకట్రాములు సోమవారం పేర్కొన్నారు. బుధవారం ఉదయం 11గంటలకు నిర్వహించే సమావేశానికి మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన ఎంపీటీసీలు సకాలంలో హాజరుకావాలని ఆయన కోరారు.

సీజనల్ వ్యాధులపై కళాప్రదర్శన

అవగాహన కల్పిస్తున్న కళాకారులు

లింగాల, జూలై 1 : మండలంలోని అంబట్‌పల్లిలో సోమవారం పరసరాల పరిశుభ్రతపై కళాప్రదర్శన ద్వారా కళాకారులు ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వానకాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పరిసరాలను ఏవిధంగా శుభ్రంగా ఉంచుకోవాలో కళాకారులు తమ ఆటాపాటలతో వివరించారు. ఇంటి చుట్టూ మురుగు నిల్వ ఉండకుండా, చెట్ల పొదలు లేకుండా ఎప్పటికప్పుడు శుభ్రపర్చుకోవాలని సూచించారు. కాచి చల్లార్చిన నీటినే తాగాలన్నారు. కార్యక్రమంలో కళాకారులు భాస్కర్, సికిందర్, నరేందర్, శివయ్య, పార్వతమ్మ, రేణుక, అస్మా పాల్గొన్నారు.

జీరో బిల్లు రాక అవస్థలు

బారులు దీరిన కరెంటు వినియోగదారులు

పెద్దకొత్తపల్లి, జూలై 1 : ఉచితకరెంటు సరఫరాలో భాగంగా జీరోబిల్లులు రాక గ్రామాల్లో ప్రజలు తీవ్రఅవస్థలు పడుతున్నారు. జీరోబిల్లురాని కుటుంబాలు ఎం పీడీవో కార్యాలయం లో సంబంధిత ఆధార్ కరెంటుబిల్లు, రేషన్‌కార్డు జిరాక్స్‌లు అందజేస్తే వెంటనే ఆన్‌లైన్ కరెంటు జీరో బిల్లు గా నమోదు చేస్తారని తెలియడంతో గ్రామాల్లోని ప్రజలు ఎంపీడీవో కార్యాలయంలో బారులు తీరారు. దీంతో సకాలంలో నెట్ రాకపోవడంతో గ్రామాల నుంచి వచ్చిన ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గ్రామాల నుంచి వచ్చిన ప్రజల నుండి దరఖాస్తులు తీసుకొని ఆన్‌లైన్ నమోదు చేయించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూస్తున్నట్లు ఎంపీడీవో నాగేంద్రం తెలిపారు.

జాబ్‌క్యాలెండర్‌ను విడుదల చేయాలి

స్టడీహాల్ ప్రారంభోత్సవం సందర్భంగా నిరుద్యోగ అభ్యర్థులతో ఉప్పల వెంకటేశ్

కల్వకుర్తి, జూలై 1 : ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ అధినేత ఉప్పల వెంకటేశ్ డిమాండ్ చేశారు. సోమవారం పట్టణంలోని పాలమూరు చౌరస్తాలో సాధన స్టడీహాల్‌ను ఆయన ప్రారంభించారు. డిగ్రీ, పీజీలు పూర్తిచేసిన అభ్యర్థులు ప్రభుత్వ ఉద్యోగాల కోసం రేయింబవళ్లు చదువుకుంటున్నారన్నారు. ఇంట్లో రకరకాల సమస్యలు, ప్రశాంత వాతావరణం ఉండదని గ్రామీణ ప్రాంతాలకు చెందిన నిరుద్యోగ అభ్యర్థులు స్టడీ హాళ్లకు వచ్చి చదువుకుంటున్నారని ఆయన తెలిపారు. నిరుద్యోగ అభ్యర్థుల గోసను ప్రభుత్వం పట్టించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఏటా 2లక్షల ఉద్యోగ ఖాళీలను భర్తీ చేస్తామని ప్రకటించిన రేవంత్ సర్కార్ ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజాసంక్షేమం గాలికొదిలిన ముఖ్యమంత్రి, మంత్రులు వికృత రాజకీయ క్రీడకు తెరలేపారని మండిపడ్డారు. కార్యక్రమం డైరెక్టర్ నవీన్‌కుమార్, బీఆర్ఎస్‌వీ నాయకులు గణేశ్, కిశోర్, రమేశ్, శ్రీనివాసులు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ని చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం జీతం 16K to 18K. ఏజెంట్ కమిషన్ 6K. 9640258899, 9640468899.

NT-325755

ప్రకటన

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794

ఏఎస్సైల సేవలు మరువలేనివి

ఉద్యోగ విరమణ పొందిన ఏఎస్సైలను సన్మానిస్తున్న ఎస్సీ రఘునాథ్

నాగర్‌కర్నూల్, జూలై 1 : ఏఎస్సైల సేవలు మరువలేనివని ఎస్సీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ అన్నారు. ఉద్యోగ విరమణ పొందిన ఏఎస్సైలు ఖాజామైనుద్దీన్, అస్లాంఖాన్, సద్దె బాలరాజును సోమవారం ఎస్సీ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 35 ఏండ్లపాటు విధి నిర్వహణలో సేవలు అందించిన పోలీస్ అధికారుల సేవలు మరువలేనివన్నారు. కార్యక్రమంలో అదనపు ఎస్సీ రామేశ్వర్, డీఎస్సీ సత్యనారాయణ, ఏవో కృష్ణయ్య, ఎస్సీ సీసీ బాలరాజు, జిల్లా పోలీస్ వెల్ఫేర్ అధ్యక్షుడు ఏఎస్సై గుణవర్ధన్‌తోపాటు సిబ్బంది పాల్గొన్నారు.

పోలీస్ ప్రజావాణికి 16 ఫిర్యాదులు

జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి ద్వారా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలనుంచి 16 ఫిర్యాదులు అందాయి. ఈ సందర్భంగా ఎస్సీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ ఫిర్యాదుదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. పరిష్కారానికి ఆయా ప్రాంతాల పోలీస్ అధికారులను ఆదేశించారు. ఫిర్యాదుల్లో న్యాయం చేయాలంటూ 5, భూమిపంచాయతీకి సంబంధించి 10, భార్యాభర్తల గొడవలకు సంబంధించి ఒక ఫిర్యాదు అందాయి.

వేంకటేశ్వరస్వామి కల్యాణం పాల్గొన్న ఎస్సీ

బిజినేపల్లి, జూలై 1 : మండల కేంద్రంలోని ఆనందగిరి గోదా సమేత లక్ష్మీ వేంకటేశ్వరస్వామి ద్వితీయ వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా సోమవారం స్వామివారి కల్యాణోత్సవం ఘనంగా నిర్వహించారు. అర్చకుల వేదమంత్రోచ్చారణల మధ్య ఉత్సవాన్ని కనుల పండువగా నిర్వహించారు. కాగా ఎస్సీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో పూర్ణాహుతి, ధ్వజారోహణం కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు అన్నప్రసాదాలను పంపిణీ చేశారు.

ఘనంగా డాక్టర్స్‌డే

వెల్దండలో ప్రైవేట్ స్కూల్‌లో వేడుకల్లో విద్యార్థులు

చారకొండ, జూలై 1 : అంతర్జాతీయ డాక్టర్స్‌డే వేడుకలను సోమవారం మండల కేంద్రంలో గ్రామీణ వైద్యులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కేక్ కట్ చేశారు. మండల వైద్యాధికారి డాక్టర్ మంజుభార్గవికి గ్రామీణ వైద్యులు శాలువతో సన్మానించారు. అదేవిధంగా వాసవీక్లబ్ ఆధ్వర్యంలో గ్రామీణ వైద్యులకు శాలువతో సన్మానించారు. కార్యక్రమంలో వైద్యులు ప్రతాప్‌గౌడ్, హరినాథ్, సత్యం, పెద్దులు, రాంబాబు పాల్గొన్నారు.

వెల్దండలో..

వెల్దండ, జూలై 1 : మండలంలోని కొట్రచౌరస్తాలో ఉన్న ఐకాన్ పబ్లిక్ స్కూల్‌లో సోమవారం డాక్టర్స్‌డేను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారి విద్యార్థినీ, విద్యార్థులు శతస్కోప్ మెడలో వేసుకొని డాక్టర్ల లా వ్యవహరించి ప్రతిభ కనబర్చారు. విద్యార్థులను అధ్యాపకులు అభినందించి ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శ్రీకాంత్, వైస్ ప్రిన్సిపల్ రవితేజా ఉపాధ్యాయులు ఉన్నారు.

ఉపాధి కల్పనలో ప్రభుత్వాలు విఫలం

- నల్లమలలో పరిశ్రమలు స్థాపించాలి
- డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు సైదులు



సర్వే నిర్వహిస్తున్న డీవైఎఫ్ఐ నాయకులు

అచ్చంపేట రూరల్, జూలై 1 : యువతకు ఉపాధి కల్పించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డీవైఎఫ్ఐ) జిల్లా అధ్యక్షుడు వర్ధం సైదులు విమర్శించారు. సోమవారం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు అచ్చంపేట నియోజకవర్గంలో నిరుద్యోగ సమస్యపై సర్వే నిర్వహించమన్నారు. డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో అచ్చంపేటలో నిర్వహించిన సర్వేలో ఆయన పాల్గొని మాట్లాడారు. నల్లమల ప్రాంతంలో వెదురుబొంగులు, తేనె, ఇప్పపూలు, చింతపండు వంటి అటవీ సంపద విరివిగా లభిస్తుందని.. యువతకు ఉపయోగపడేలా ప్రాసెసింగ్ యూనిట్లను స్థాపించి ఉపాధి అవకాశాలు కల్పించాలన్నారు. నిరుద్యోగ సమస్య నిర్మూలనకు ప్రభుత్వాలు చొరవ తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు మహేశ్, ఉపాధ్యక్షులు అనిల్, మహేశ్, కమిటీ సభ్యులు లక్ష్మణ్, సంతోష్, రాము, నవీన్, యువకులు పాల్గొన్నారు.

ట్రాన్స్‌పోర్ట్ కార్మికుల నిరసన

నిరసన వ్యక్తం చేస్తున్న నాయకులు

నాగర్‌కర్నూల్‌టౌన్, జూలై 1 : జిల్లా కేంద్రంలో ఏఐఆర్‌టీడబ్ల్యూఎఫ్, సీఐటీయూ ఆధ్వర్యంలో సోమవారం ట్రాన్స్‌పోర్ట్ కార్మికుల నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి రామయ్య మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ మూడో సారి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ సెక్షన్ 106 బీఎన్ఎస్‌లోని సబ్ సెక్షన్ 2 మినహా కొత్తగా అమల్లోకి వచ్చిన చట్టాలను వ్యతిరేకించాలన్నారు. 2024 జూలై 1 నుంచి అమలు చేసే చట్టంలో ప్రమాదాలకు డ్రైవర్లను బాధ్యులుగా చేయకూడదని, కారణాలను పరిశీలించిన తర్వాత కేసులు బుక్ చేయాలని, అలా కాకుండా కేవలం డ్రైవర్ తప్పిదమే ఉన్నట్ట